# అభ్యుదయం

*The Pride of Telugu national daily*

RNI: TEL TEL /2019/12836





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 08-10- 2026 సంపుటి : 6 సంచిక : 237 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00


## బీజేపీ దళిత మహిళా నేతకు తీవ్ర వేధింపులు




- బీజేపీ దళిత మహిళా నేతపై బీజేవైఎం మాజీ ట్రెజరర్ సాయిప్రసాద్ దుర్మార్గం
- లొంగకుంటే భర్త, పిల్లల్ని చంపుతానన్నడు
- బాధితురాలి ఫిర్యాదు పట్టించుకోని పోలీసులు
- రేవంత్‌తోనూ సాయికి సన్నిహిత సంబంధాలు
- బీజేపీ మహిళా నేత ఫిర్యాదుపై సిట్ వేయాలి
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ డిమాండ్

## ఈశాన్య ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్థుల భవనం

- ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీసిన ప్రజలు
- శిథిలాల తొలగింపు చర్యలను వేగవంతం
- శిథిలాల నుంచి నలుగురిని కాపాడిన స్థానికులు




## 'రోడ్ డస్ట్' నియంత్రణకు ప్రత్యేక దృష్టి

- సమన్వయంతో స్వచ్ఛ వాయు లక్ష్య సాధనకు టిజిపిసిబి కృషి
- కాలుష్య మూలాల నిర్మూలనే లక్ష్యంగా విస్తృత కార్యక్రమాలు
- వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ మరింత బలోపేతం
- ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం పెంపు
- స్వచ్ఛ వాయు సర్వేక్షణలో తెలంగాణకు గుర్తింపు
- టిజిపిసిబి మెంబర్ సెక్రటరీ రవి వెల్లడి
- వాయు నాణ్యత మెరుగుదలకు శాస్త్రీయ పర్యవేక్షణ, సమగ్ర కార్యాచరణ
- కాలుష్య మూలాల నియంత్రణకు ప్రభావవంతమైన చర్యలు
- కాలుష్య మూలాల నియంత్రణపై సెక్రటేరియట్‌లో సమావేశం



హైదారాబాద్, **అభ్యుదయం**
తెలంగాణలో వాయు కాలుష్య నియంత్రణ, వాయు నాణ్యత మెరుగుదల కోసం ఎయిర్ క్వాలిటి మానిటరింగ్ కమిటి(ఎక్యూఎంసి) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ అన్నారు. శాస్త్రీయ పర్యవేక్షణ, కాలుష్య మూలాల గుర్తింపు, నియంత్రణ చర్యలు, పచ్చదనం పెంపు, ప్రజా అవగాహన కార్యక్రమాలతో కూడిన సమగ్ర కార్యాచరణను కొనసాగిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ రోజు సెక్రటేరియట్ లో కమిటి ఛైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ గారి

మిగతా 2లో

## రెపో రేటు 5.50 శాతానికి పెంపు

- 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ
- ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక
- ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం
- ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!!
- 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి
- ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు
- ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్



న్యూఢిల్లీ, **అభ్యుదయం**: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.75 శాతానికి చేరాయి.ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దీంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం

- మిగతా 2లో పేజిలో

## దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు..




- గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు
- తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం!
- ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు

మిగతా 2లో

## తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ
- 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



మిగతా 2లో

హైదారాబాద్, **అభ్యుదయం**
తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు.

## సీఎం ను కలిసిన ఆసియా క్రీడల విజేతలు



2026 ఆసియా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిపెట్టిన క్రీడాకారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.

2లో

## ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు కొత్త ఊపు

- గత రెండేళ్లలో 9.3 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించగల 714
- ప్రాజెక్టుల ప్రణాళికను సిద్ధం చేసాం
- కోస్టల్ సిటి గా అభివృద్ధి చేయడమే ధ్యేయం
- వాణిజ్యం, ఆహార సుద్ధి శాఖా మంత్రి టి.జి.భరత్



# ఈశాన్య ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్థుల భవనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 07 దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఓ ఐదు అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. కళ్లముందే భారీ భవనం నేలమట్టం కావడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు, హాహాకారాలు చెలరేగాయి. భారీ ఎత్తున శబ్దం రావడంతో స్థానికులు భయంతో ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. బుధవారం మధ్యాహ్నం సుమారు 3:15 గంటల సమయంలో భవనం కూలిపోయినట్లు ఫైర్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. శిథిలాల తొలగింపు చర్యలను వేగవంతం చేశాయి. జిల్లా డీసీపీ ఆర్తి బీనా స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం నలుగురిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే సమీపంలోని రాజీవ్ గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అయితే భవన యజమానితో పాటు ఒకే కుటుంబానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు ఇంకా శిథిలాల కిందే చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. శిథిలాల కింద ఊపిరాడక అల్లాడుతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గురైన భవనం కేవలం 25 చదరపు గజాల విస్తీర్ణంలోనే నిర్మించినట్లు ప్రాథమిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

హైదారాబాద్, అక్టోబర్ 07 రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. . పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలిపేం దుకు ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదికగా పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక, అనుదీప్, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, ఎండీ, అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

## బీజేపీ దళిత మహిళా నేతకు తీవ్ర వేధింపులు

హైదరాబాద్, అక్టోబర్ 7 బీజేపీ దళిత మహిళా నేతకు పదవుల ఆశచూపి అదే పార్టీకి చెందిన బీజేవైఎం జాతీయ మాజీ కోశాధికారి పీఎం సాయి ప్రసాద్ తీవ్ర వేధింపులకు గురిచేశారని, మూడుసార్లు బెడ్‌రూమ్‌కు రావాలంటూ ఆమెపై ఒత్తిడి చేశారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. బండి భగీరథ లైంగిక వేధింపుల కేసు మరువక ముందే మరో బీజేపీ నేత దుర్మార్గం బయటపడిందని పేర్కొన్నారు. స్వశక్తితో రాజకీయాల్లో పైకి రావాలని కోరుకుంటున్న దళిత మహిళను బెడ్‌రూమ్‌లోకి రావాలని వేధించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. బాధితురాలు హైదరాబాద్ అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 5న ఫిర్యాదు చేసినా అక్కడి పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని, ఏదో నామ్‌కేవాస్తేగా ఎఫ్ఐఆర్ నమోదుచేసి వదిలేశారని తెలిపారు. నిందితుడు సాయి ప్రసాద్‌ను అరెస్ట్ చేయకుండా ఇటు బీజేపీ పెద్దలు, అటు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యులు అండగా ఉంటున్నారని ఆరోపించారు.హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దళిత మహిళకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మహిళా నేతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు తనను కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని, ఆవేదనను వివరించారని తెలిపారు. బీజేపీ ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్న మహిళపై సాయిప్రసాద్ తీవ్రమైన లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

# ‘రోడ్ డస్ట్’ నియంత్రణకు ప్రత్యేక దృష్టి

ఆధ్వర్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి గారు కమిటీ మెంబర్ కన్వీనర్ గా నిర్వహించిన ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఆమోదించిన ఎక్యుఎంసి కార్యాచరణ ప్రణాళికలోని అంశాల పై చర్చించింది. సీనియర్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్, చీజూత్రా నోడల్ ఆఫీసర్ ప్రసాద్, జీహెచ్ఎంసి, సైబరాబాద్ మల్కాజ్గిరి కార్పొరేషన్ల కమిషనర్లు, నల్గొండ కలెక్టర్, సిడిఎంఎ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కమిషనర్, టిజిఎస్ ఆర్ టిసి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరి ట్రాఫిక్ కమిషనరేట్ల అధికారులు, టిజి ఐఐసి, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన కార్యక్రమాల పై చర్చించిన తర్వాత ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ కమిటి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, ఫలితాలను సమావేశం విశ్లేషించింది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద ఎక్యుఎంసి చేపడుతున్న కార్యక్రమాలను సీనియర్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ ప్రసాద్ కమిటి ఛైర్మన్ అహ్మద్ నదీమ్, టిజిపిసిబి మెంబర్ సెక్రటరీ, కమిటి మెంబర్ కన్వీనర్ రవి, కమిటి సభ్యులకు వివరించారు.

వాయు నాణ్యతను మరింత ఖచ్చితంగా, నిరంతరంగా పర్యవేక్షించేందుకు 13 ‘నిరంతర పరిసర వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నది. పర్యవేక్షణ కేంద్రాల స్థానాలను శాస్త్రీయంగా నిర్ణయించి, ఆయా ప్రాంతాల్లోని వాయు నాణ్యతకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని పొందేలా సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. డేటాను సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావ డానికి “ఎయిర్ క్వాలిటి డ్యాష్ బోర్డు” అభివృద్ధి ప్రక్రియ కూడా కొనసాగుతున్నది. సంబంధిత శాఖలకు అలర్ట్ ల ద్వారా వాయు నాణ్యతకు సంబంధించిన సమాచారం చేరవేస్తారు. అదేవిధంగా తక్కువ వ్యయంతో వాయు నాణ్యతను పర్యవేక్షించే ‘లో కాస్ట్ సెన్సార్ల వినియోగాన్ని కూడా విస్తరిస్తున్నారు. టిజిపిసిబి ఆధ్వర్యంలో బొల్లారం, జీడిమెట్ల ప్రాంతాల్లో ఇప్పటికే 8 ఎల్సిఎస్ లను ఏర్పాటు చేశారు. రీసైక్లింగ్, క్రషింగ్ తదితర కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లో, అలాగే నిర్మాణ, కూల్చివేత ప్రదేశాల్లో ఎల్సిఎస్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.పట్టణ వాయు కాలుష్యంలో ధూళికణాల కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోడ్ డస్ట్ నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రోడ్ల మెరుగుదల, ఎండ్-టు-ఎండ్ పేవింగ్, మెకానికల్ రోడ్ స్వీపింగ్, బహిరంగ ప్రాంతాల్లో పచ్చదనం పెంపుదల, ట్రాఫిక్ కారిడార్లలో గ్రీన్ కవర్, మినీ ఫారెస్టులు, మియావాకీ ప్లాంటేషన్లు వంటి చర్యలను నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (చీజూత్రా) కింద చేపడుతున్నారు.

మెకానికల్ రోడ్ స్వీపింగ్‌పై టిజిపిసిబి నిర్వహించిన అధ్యయన ఫలితాలను మూడు పట్టణ స్థానిక సంస్థల అధికారులకు వివరించేందుకు వర్క్ షాప్ నిర్వహించగా, సుమారు 100 మంది అధికారులు పాల్గొన్నారు. అధ్యయన సిఫారసులను రాబోయే సర్వీస్ ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతుల విస్తరణ, పీయూసి వ్యవస్థ బలోపేతం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ వాహనాల కొనుగోలు, అద్దెకు తీసుకునే వాహనాల్లో ఈవీ లకు ప్రాధాన్యత కల్పించే చర్యలు అమలయ్యాయి. పీయూసి వ్యవస్థను మరింత సమర్థవంతం చేసేందుకు రాష్ట్రంలోని 516 పీయూసి కేంద్రాలను కేంద్ర సర్వర్‌తో అనుసంధానం చేశారు. ఇప్పటివరకు 36,14,208 పరీక్షలు నిర్వహించినట్లు రవాణా శాఖ నివేదించింది. పీయూసి గడువు ముగిసిన వాహనాలపై ఆటోమేటిక్ చలాన్ల విధానం అమలు చేసేందుకు వాహనాల నంబర్ ప్లేట్లను స్వయంచాలకంగా గుర్తించే కెమెరాల ఏర్పాటుకు కూడా చర్యలు చేపడుతున్నారు.

## దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు..

హైదారాబాద్, అక్టోబర్ 07

దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది.ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది. రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440. అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదారాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది.

# ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు కొత్త ఊపు

విశాఖపట్నం, ఆర్థిక అభివృద్ధి పవర్పాయింట్ లో కనిపించకూడదు.. ప్రజల జీవితాల్లో కనిపించాలనే లక్ష్యం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని, అందులో భాగంగానే పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ పెట్టుబడుదారులకు చేయూతనిస్తున్నట్లు వాణిజ్యం, ఆహార సుద్ధి శాఖా మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. విశాఖ మలో గంబీరం లో నున్న ఐ ఐ ఎం లో బుధవారం జరిగిన 31 వ ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఎంఓయూలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడండి అని చెప్పారని తెలిపారు. 2024 జూన్ నుండి ఇప్పటివరకు 22.6 లక్షల కోట్ల విలువైన, 9.3 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించగల 714 ప్రాజెక్టుల ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింద న్నారు. ఇప్పటికే రు.5 లక్షల కోట్ల విలువైన 257 ప్రాజెక్టులు క్షేత్రస్థాయికి చేరుకుంటున్నాయని, రాబోయే కొద్ది నెలల్లో మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఫోర్బ్స్ నివేదికల ప్రకారం భారతదేశంలో ప్రతిపాదిత పెట్టుబడులలో 25.3% వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దేనని, భారతదేశం మొత్తం మీద వచ్చే ప్రతిపాదిత పెట్టుబడులలో నాలుగో వంతు ఒకే ఒక రాష్ట్రానికి వస్తోందని, అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని అన్నారు.

ముఖ్యమంత్రి ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ నుండి ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ వైపు అడుగులు వేయడం గురించి మాట్లాడుతున్నారనీ ఇది పెట్టుబడుదారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇందిస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు, మంత్రులు, ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నామని, పెట్టుబడిదారునికి జరిగే ఆలస్యం జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు జరిగే ఆలస్యమేనని భావించాల్సి ఉందన్నారు.

ఈ రోజు 92,000 పైగా ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. 21,498 కోట్ల విలువైన 31 ఎంఓయూలు కుదుర్చుకుంటున్నామని, ఈ రోజే సుమారు 5,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని తెలిపారు.

నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ సంస్థ దాదాపు రు.1.35 లక్షల కోట్ల వ్యయంతో, 18 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో, 55,000 ఉద్యోగాల కల్పన లక్ష్యంగా భారీ ప్రాజెక్టును అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు

. గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లతో 1 గిగావాట్ ఎఐ హబ్‌ను, రిలయన్స్ సంస్థ 17 బిలియన్ డాలర్లతో 1.5 గిగావాట్ ఎఐ క్లస్టర్‌ను నిర్మిస్తున్నాయని, 2030 నాటికి డేటా సెంటర్ల సామర్థ్యం 6.5 గిగావాట్లకు చేరుతుందని అంచనావేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌గానో పిలవబడటం ఇష్టం లేదని, వైజాగ్ తనదైన గుర్తింపు, బలాలు, భవిష్యత్తు కలిగిన మొట్టమొదటి గ్లోబల్ నగరంగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది . జులైలో ఇది 4.45 శాతంగా ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపో రేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపో రేటు పెరగొచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, మార్కెట్లలో మారుతున్న రిస్కుల నేపథ్యంలో ముందస్తు చర్య తీసుకోవడం మంచిదని ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావం, అక్టోబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కూడా రబీ పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు తెలిపారు. మరోవైపు రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ ‘జంబో హైక్’ వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. ...........

### సీఎం ను కలిసిన ఆసియా క్రీడల విజేతలు

అమరావతి,2026 ఆసియా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిపెట్టిన క్రీడాకారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆసియా క్రీడల విజేతలు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సాధించిన పతకాలు, వారి అత్యుత్తమ ప్రదర్శనను సీఎం కొనియా డారు. అంతర్జాతీయ వేదికలపై మాతృ భూమి పేరును నిలబెట్టిన క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి అంతర్జా తీయంగా రాణించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో క్రీడాకారులు శ్రీ చరణి, వెన్నం జ్యోతిసురేఖ ఉన్నారు. సహా మొత్తం 8 పతకాలను మన రాష్ట్ర క్రీడాకారులు కైవసం చేసుకున్నారని సీఎం చంద్రబా బుకు శాప్ ఎండీ భరణి వివరించారు. ప్రభుత్వం తరపున పూర్తి ప్రోత్సాహం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# అక్రమమని తేలితే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతా




మహబూబ్ నగర్ : అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ( చీఱతీఱఅయిఱఅ =వసఎఎ ) తిప్పికొట్టారు. తాను అరగుంట భూమిని అక్రమంగా సంపాదించినట్లు రుజువు చేస్తే ముక్క నేలకు రాసి క్షమాపణ చెబుతానని మంత్రులకు సవాలు విసిరారు.పాలమూరు జిల్లాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది ఎకరాల భూమిని సంపాదించారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడు సంవత్సరాలైన కాంగ్రెస్ నాయకులు ( జశీఅస్త్రతీవంం రాఘుఎవతీం ) చేసిన ఆరోపణలు నేటికి రుజువు చేయలేక పోయారని విమర్శించారు. వ్యతిరేక ప్రచారాలు చేస్తే చట్టబద్ధంగా ఎదుర్కుంటా మని హెచ్చరించారు.పానగల్ వ్యవసాయ క్షేత్రం తన కష్టార్జితమని వెల్లడించారు.

663 సర్వే నంబర్ ఉబేద్దుల కొత్వాల్ చెందినదని, ఇందులో అధికారులపై ఒత్తిడి చేసి మా అమ్మాయికి చెందిన అరగంట అక్రమమని తేల్చారని ఆరోపించారు. ప్రభుతంపై నిత్యం పోరాడుతున్న తనపై వ్యక్తిగత కక్షకు పాల్పడుతున్నారు. అన్ని ఆస్తులు బహిరంగ పరుస్తా. మీకు చేతనైతే మీడియా సాక్షిగా తనపై చేసిన భూ ఆక్రమణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అసూయా, కుయుక్తులతో రాజకీయ మనుగడకు తావు లేదని, దమ్ముంటే ఛాలెంజ్ స్వీకరించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మంత్రులకు సూచించారు.

జూరాల నుంచి నీళ్లు వదలి రైతాంగాన్ని కాపాడాలి

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో 70 టీఎంసీల నీళ్లున్నాయని , పంపులను నిర్విరామంగా నడిపి, జూరాల నుంచి నీళ్లు వదలి రైతాంగాన్ని కాపాడాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. నార్లపూర్ పంపులు వెంటనే ప్రారంభించకపోతే 12వ తారీఖున వేలాది మంది రైతులతో ముట్టడిస్తామనిదఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు కరెంట్ లేక,నీళ్లు లేక,యూరియా లేక రుణమాఫీ లేక రైతు భరోసా లేక ఇబ్బందులు పడుతుంటే రైతాంగాన్ని అందుకోవాల్సింది పోయి ప్రజా సమస్యల పట్ల నిత్యం ప్రశ్నిస్తుంటే వ్యక్తిగత కక్ష్యకు పాల్పడడం నాయకుల కుసంస్కారానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, లక్ష్మారెడ్డి, నందిమల్ల అశోక్, కృష్ణా నాయక్, మాణిక్యం, వనం.రాములు, రాళ్ళ కృష్ణయ్య, గంధం పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే..

### జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయనున్న రాహుల్ గాంధీ, ప్రతిపక్ష ఎంపీలు



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళన మరింత ఉధృతంగా మారనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టనున్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రతిపక్ష ఎంపీలతో కలిసి జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపడతానని చెప్పారు. ఇండియా బ్లాక్ ఎంపీలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో బుధవారం ప్రతిపక్ష ఎంపీలతో కాంగ్రెస్ పార్టీ లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.ఈ మీటింగ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం తాము ఎన్నికల సంఘానికి చెందిన ముగ్గురు అధికారులను కలవాలని ప్రయత్నించినట్లు చెప్పారు. అయితే, ఇందుకు అనుమతి కోరినప్పటికీ తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని తెలిపారు. తమ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని, చివరకు నిరసన తెలిపేందుకు కూడా అనుమతివ్వలేదని ఆరోపించారు. అందువల్ల జంతర్‌మంతర్ వద్ద ప్రతిపక్ష ఎంపీలతో కలిసి ఆందోళనకు దిగుతున్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే అని, ఆయనను చట్టబద్ధమైన ఎన్నికల సంఘం ప్రధాన అధికారిగా గుర్తించడం లేదన్నారు.

ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఈసీ జ్ఞానేష్ కుమార్ కలిసి దేశ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశారని రాహుల్ ఆరోపించారు. వాళ్లంతా దేశానికి కుట్రదారులే అన్నారు. వారిపై తాము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్ఞానేష్ కుమార్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందే అని స్పష్టం చేశారు. ఈ ఆందోళనల సందర్భంగా తనపై నమోదయ్యే ప్రతి ఎఫ్ఐఆర్‌ను ఒక మెడల్‌గా భావిస్తానని రాహుల్ అన్నారు. తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, 100 ఎఫ్ఐఆర్‌లు తన టార్గెట్ అంటూ వివరించారు. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఉన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రతిపక్షాల పోరాటం కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బియ్యం ధరలు



అమరావతి అక్టోబర్ 7 :
తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బియ్యం ధరలు
గత నాలుగు నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. సన్నబియ్యం ధర రూ.55 నుంచి రూ.83కు చేరగా, నాణ్యత తక్కువ గల బియ్యం కూడా రూ.60 పైనే పలుకుతోంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి, ధాన్యం దిగుబడి తగ్గడం, యాసంగి సాగు విస్తీర్ణం తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, మిల్లర్ల అక్రమాలు, ప్రభుత్వ ధాన్యం మాయం, రేషన్ బియ్యం రీసైక్లింగ్ వంటి కారణాలతో ధరలు పెరిగాయి

# వాళ్లు సంఘవిద్రోహ శక్తులు కాదు విద్యార్థులు..

### మహా సర్కారుపై బాంబే హైకోర్టు ఫైర్..!



మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ నిరసన తెలుపుతున్న విద్యార్థులు సంఘవిద్రోహ శక్తులేమీ కాదని బాంబే హైకోర్టు వ్యాఖ్యానించింది. ఉద్యోగ నియామక పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా చూడటం ప్రభుత్వ బాధ్యతని స్పష్టంచేసింది. పరీక్షలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో విశ్వా సాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించింది.ఎంపీఎస్సీ పరీక్షల్లో అవకతవకలపై పుణెలో విద్యార్థులు చేపట్టిన నిరసనలకు వ్యతిరేకంగా స్థానికులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయని విద్యార్థులు భావిస్తే వారికి ఆందోళన చేసే హక్కు ఉంటుందని వ్యాఖ్యానించింది. విద్యార్థులు సన్నద్ధత కోసం ఎంతో సమయం వెచ్చించి ఉంటారని సీజే జస్టిస్ మహేశ్‌చంద్ర త్రిపాఠి, జస్టిస్ అద్వైత్ సేథ్నా ధర్మాసనం పేర్కొన్నది.రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఆందోళనలపై అధికారులు సంయమనం పాటిస్తున్నారని,

నిరసనకారులపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని తెలిపారు. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో చాలావరకు ప్రభుత్వం నెరవేర్చిందని, ఎంపీఎస్సీ ఛైర్మన్ రాజీనామా అంశం కూడా గవర్నర్ పరిశీలనకు పంపిందని చెప్పారు. కేసులు నమోదు చేయలేదనే విషయాన్ని హైకోర్టు అభినందిస్తూనే.. 'వాళ్లు విద్యార్థులు.. సంఘవిద్రోహ శక్తులు కాదు' అని వ్యాఖ్యానించింది.ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిశీలనలో ఉన్నందున విద్యార్థులు కూడా తమ చదువులపై దృష్టి సారించాలని సూచించింది. తదుపరి విచారణను నవంబర్ 25కు వాయిదా వేసింది.

## ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి.....





వరంగల్ తూర్పు :- వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖిలా వరంగల్ మండల కన్వీనర్ కర్నే రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఎన్నికలలో ఓటర్లను చైతన్యపరచడం, అర్హులైన పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో ముందుకు సాగడం వంటి పలు విలువైన సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కర్నే వాసుదేవ్, సీనియర్ నాయకులు కత్తి సాంబయ్య, శ్రీరామ్ నాగరాజు,ఏలుగు రవికుమార్, గందే గోపి, సర్గ సంజీవ్, రావుల రాజేశ్వర్, పాలపోయిన వర్షిత్, కార్తీక్, వంశీ,వరుణ్, ఆదిత్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును హరిస్తే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది

- దేశప్రజల గొంతుక రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం సిగ్గుచేటు...
- బీజేపీ పాలనలో ప్రతి దాంట్లో చోరీ
- చివరకు ఓటు చోరీకి పాల్పడే పరిస్థితి: ఎమ్మెల్యే నాయిని
- డీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ అక్టోబర్ 07
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కూడా హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనపై ఢిల్లీలో పోలీసులు అరెస్ట్ చర్యలను నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి పాల్గొన్నారు.హనుమకొండ డీసీసీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును కూడా కాపాడుకోలేని పరిస్థితి రావడం దురదృష్టకరం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ప్రజా సంస్థలను బలోపేతం చేయడం కంటే వాటిని నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనుకుంటే పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న సమయంలో ఎన్నికల్లో గెలవడానికి ఓటర్లనే తొలగించే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ మిగులుతుంది అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన చేస్తుంటే ఆయనను, ఇతర ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అక్టోబర్ 6న ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల మండిపడ్డారు.ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన సమస్య కాదు. ఓటు హక్కు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అంశాలపై ఆలోచించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,ఆర్టీఏ మెంబెర్ పల్లకొండ సతీష్ కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్థానిక ఎన్నికలు

### ఎలక్షన్ వ్యయ పరిమితి ఖరారు, గైడ్‌లైన్స్ జారీ చేసిన ఎస్ఈసీ




అమరావతి అక్టోబర్ 7:
లిఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విడుదల చేసింది. ముఖ్యంగా అభ్యర్థుల ఎన్నికల ప్రచార వ్యయంపై పరిమితిని ప్రకటించింది.

ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అరికట్టేందుకు అభ్యర్థులు ఎంత ఖర్చు చేయాలో ఆ పరిమితిని ఖరారు చేస్తూ సంబంధిత మార్గదర్శకాలను వెలువరించింది. ఈ మేరకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వారీగా పరిమితులను నిర్దేశించినట్టుగా ఎస్ ఈ సి వెల్లడించింది.లి

**ఖర్చు లిమిట్ దాటితే కఠిన చర్యలు**

లిరాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్ ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సభ్యుడు రూ.2 లక్షలు, మున్సిపాలిటీ వార్డు సభ్యుడు రూ.1.5 లక్షలు, నగర పంచాయతీ వార్డు సభ్యుడు లక్ష రూపాయలు మాత్రం ఖర్చు చేయాల్సి ఉంటుంది. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో నిలిచే అభ్యర్థులు ఈ రూల్స్‌కు లోబడే ఖర్చు చేయాలని ఎస్ఈసీ వెల్లడించింది. అభ్యర్థులు ప్రతి పైసాకు సంబంధించి లెక్కలను ఎన్నికల సంఘానికి అందించాలని కూడా స్పష్టం చేసింది. ఖర్చులని ప్రత్యేక అధికారుల టీమ్‌లు నిశితంగా పరిశీలిస్తాయని తెలియజేసింది.

# జీం2 అనుమతులతో ఐదు అంతస్తుల నిర్మాణం?

**కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో భవనంపై అనుమానాలు.. గతంలో సీజ్ చేసినా ఇప్పుడు ఆక్యుపెన్సీకి సిద్ధం**

అభ్యుదయం - కూకట్ పల్లి (అక్టోబర్ 07):
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, నిబంధనల అమలుపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లోని ప్లాట్ నంబర్ 477లో నిర్మించిన ఓ భవనం విషయంలో స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. జీం2 నిర్మాణానికి మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ ఐదు అంతస్తులు నిర్మించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
స్థానికుల సమాచారం ప్రకారం.. నిర్మాణ సమయంలోనే నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారనే అభ్యంతరాలు రావడంతో అప్పట్లో మున్సిపల్ అధికారులు భవనాన్ని సీజ్ చేసినట్లు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం అదే భవనం నిర్మాణం పూర్తిచేసుకుని ఆక్యుపెన్సీకి సిద్ధమవుతున్న పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**'అప్పుడు అక్రమం.. ఇప్పుడు ఎలా సక్రమం?'**

గతంలో అధికారులు చర్యలు తీసుకున్నట్లు చెబుతున్న నిర్మాణం ప్రస్తుతం పూర్తిస్థాయిలో సిద్ధం కావడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు. భవన నిర్మాణానికి సంబంధించి అనుమతులు, సవరించిన ప్లాన్, అదనపు అంతస్తులకు అనుమతి, రెగ్యులరైజేషన్ లేదా ఇతర చట్టపరమైన అనుమతులు ఏమైనా జారీ అయ్యాయా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.నిర్మాణ సమయంలో అక్రమమని పేర్కొని సీజ్ చేసిన భవనం.. ఆ తర్వాత ఏ ప్రక్రియ ద్వారా తిరిగి నిర్మాణం కొనసాగించింది? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**అధికారులపై 'ప్రభావం' ఆరోపణలు**

ఈ వ్యవహారంలో స్థానికంగా ఓ రాజకీయ నాయకుడు/స్థానిక నేత మున్సిపల్ అధికారులపై ప్రభావం చూపుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారులు, సంబంధిత సిబ్బందితో ఆయన సన్నిహితంగా వ్యవహరిస్తున్నారనే చర్చ స్థానికుల్లో జరుగుతోంది.
అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ధారించే అధికారిక ఆధారాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఎవరైనా అధికారులపై ప్రభావం చూపారనే ఆరోపణ నిజమైతే, సంబంధిత అధికారులు దీనిపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**రికార్డులు బయటపెడితే స్పష్టత**

ఈ వ్యవహారంపై అనుమానాలకు తెరపడాలంటే సంబంధిత మున్సిపల్ సంస్థ అధికారిక రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా:
ప్లాట్ నంబర్ 477కు మంజూరైన అసలు బిల్డింగ్ పర్మిషన్ ఏమిటి?
అనుమతించిన అంతస్తుల సంఖ్య ఎంత?
ఐదు అంతస్తుల నిర్మాణానికి అదనపు అనుమతి తీసుకున్నారా?
గతంలో భవనాన్ని సీజ్ చేసిన తేదీ, కారణం ఏమిటి?
సీజ్ అనంతరం నిర్మాణం కొనసాగించేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
భవనానికి ఆక్యుపెన్సీ/కంప్లీషన్ సర్టిఫికెట్ జారీ చేశారా?
ఏదైనా రెగ్యులరైజేషన్ లేదా సవరణ అనుమతి పొందారా?
ప్రస్తుతం భవనంపై మున్సిపల్ సంస్థకు ఎలాంటి బకాయిలు, కేసులు లేదా నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయి?ఈ ప్రశ్నలకు అధికారిక పత్రాల ఆధారంగా సమాధానాలు లభిస్తే అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**నిబంధనలు అందరికీ సమానమేనా?**

నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై అధికారులు చర్యలు తీసుకోవడం సాధారణ ప్రక్రియ. అయితే ఒక నిర్మాణాన్ని ఒక దశలో అక్రమంగా గుర్తించి సీజ్ చేసిన తర్వాత, అదే నిర్మాణం పూర్తయి ఆక్యుపెన్సీకి సిద్ధమయ్యే వరకు పరిస్థితి ఎలా మారిందన్నది ప్రజలకు అర్థమయ్యేలా అధికారులు వివరించాల్సిన అవసరం ఉంది.ప్రత్యేకంగా నివాస ప్రాంతాల్లో అదనపు అంతస్తుల నిర్మాణం జరిగితే ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, సెట్‌బ్యాక్స్, రోడ్డు వెడల్పు, డ్రైనేజీ, నిర్మాణ భద్రత వంటి అంశాలపై కూడా



కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లోని ప్లాట్ నంబర్ 477లో జీం2 అనుమతులతో ఐదు అంతస్తులు నిర్మించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న భవనం. గతంలో సీజ్ చేసిన ఈ నిర్మాణం ప్రస్తుతం ఆక్యుపెన్సీకి సిద్ధమవుతుండటంపై స్థానికుల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రభావం ఉండే అవకాశం ఉంది. అందువల్ల కేవలం అనుమతుల అంశంగానే కాకుండా భవన భద్రత, పరిసర ప్రాంతాలపై ప్రభావం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్థానికుల డిమాండ్ ప్లాట్ నంబర్ 477లోని నిర్మాణంపై సమగ్ర తనిఖీ నిర్వహించి, మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగా భవనం నిర్మించారా లేదా అనే విషయాన్ని తేల్చాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో జారీ చేసిన నోటీసులు, సీజ్ ఉత్తర్వులు, తదుపరి అనుమతులు, ప్రస్తుత ఆక్యుపెన్సీ స్థితిపై పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
అక్రమమైతే చర్యలు.. నిబంధనల ప్రకారం అనుమతులు పొందితే స్పష్టమైన వివరణ ఇవ్వడం ద్వారా ఈ వివాదానికి ముగింపు పలకాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

# కూకట్‌పల్లి కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్‌గా ఎం.డి. చున్ను పాషా

హైదరాబాద్, అక్టోబర్ 7 (అభ్యుదయం): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్‌గా ఎం.డి. చున్ను పాషా నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మన్ మిర్జా అజీజుల్లా బైగ్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.కూకట్‌పల్లి మండలం మూసాపేటకు చెందిన చున్ను పాషా తన బాధ్యతలను తక్షణమే స్వీకరించి, భారత జాతీయ కాంగ్రెస్ రాజ్యాంగం, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని నియామక లేఖలో సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.పార్టీ అగ్రనేతలు అనుముల రేవంత్ రెడ్డి, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఇర్ఫాన్ జీ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు లేఖలో తెలిపారు. అలాగే బండి రమేష్ జీ మార్గదర్శకత్వంలో పనిచేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో మైనారిటీ కాంగ్రెస్‌ను మరింత చురుకుగా తీర్చిదిద్దాలని సూచించారు. పార్టీ నాయకత్వాన్ని గౌరవిస్తూ మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చున్ను పాషాను కోరారు.





# కూకట్‌పల్లిలో MLC అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో కాంగ్రెస్ నేతల సమావేశం

అభ్యుదయం - కూకట్ పల్లి, (అక్టోబర్ 7): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్ ఎల్ సి అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ట్రాజజ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.
సమావేశంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని బండి రమేష్ ప్రస్తావించారు. పార్టీ అధిష్టానం సూచనలను పాటిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.
రాబోయే ఎమ్ ఎల్ సి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ తో పాటు వివిధ విభాగాల నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.
సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతుగా




సమావేశానికి హాజరైన కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతానని చెప్పారు.ఎన్నికల సమయంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని



ఆయన కోరారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.
ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ , వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాష్ట్ర స్థాయి డాక్ అదాలత్

భారతీయ డాక
India Post

అభ్యుదయం - హైదరాబాద్, (అక్టోబర్ 7): ఇండియా పోస్ట్ వినియోగదారుల సేవలకు సంబంధించిన ప్రజల ఫిర్యాదులు, సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి డాక్ అదాలత్ నిర్వహించనున్నట్లు చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం తెలిపింది.ఈ డాక్ అదాలత్ అక్టోబర్ 23న మధ్యాహ్నం 12 గంటలకు వర్చువల్ విధానంలో నిర్వహించనున్నారు. కార్యక్రమం ముఖ్య తపాలా జనరల్ కార్యాలయం, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్-500001 నుంచి జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని ఇండియా పోస్ట్ కస్టమర్ సర్వీసులకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు అక్టోబర్ 14, 2026లోపు సమర్పించాలి. ఫిర్యాదులను ఆఫ్‌లైన్‌లో శ్రీమతి ఎస్. విజయ జ్యోతి, అసిస్టెంట్ డైరెక్టర్ (జూ), చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్-500001 చిరునామాకు పంపవచ్చు.ఫిర్యాదు కవర్‌పై తప్పనిసరిగా "డాక్ అదాలత్" అని స్పష్టంగా రాయాలి. ఫిర్యాదుదారులు తమ మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ లేదా చిరునామాను తప్పనిసరిగా పొందుపరచాలి.
ఆన్‌లైన్‌లో కూడా జూస్త్రషశే.శ్రీఏఅఆఅసఖుజూశీర్.స్త్రశీజ.అఅ ఈమెయిల్‌కు ఫిర్యాదులను పంపవచ్చు. ఈమెయిల్‌లో లేదా సబ్జెక్ట్‌లో మొదటి లైన్‌లో "డాక్ అదాలత్ ఫిర్యాదు" అని స్పష్టంగా పేర్కొనాలి. ఈమెయిల్ అక్టోబర్ 14న సాయంత్రం 5.45 గంటల్లోపు కార్యాలయానికి చేరాలి.ఒక ఫిర్యాదును సమర్పించేందుకు పోస్టు లేదా ఈమెయిల్‌లో ఏదో ఒక విధానాన్ని మాత్రమే ఎంచుకోవాలని అధికారులు సూచించారు. డాక్ అదాలత్‌లో పాల్గొనే ఆన్‌లైన్ లింక్‌ను సంబంధిత ఫిర్యాదుదారుల మొబైల్ నంబర్ లేదా ఈమెయిల్‌కు తగిన సమయంలో పంపిస్తారు.సిబ్బంది సమస్యలు, సేవా విషయాలు, గౌరవనీయ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలను డాక్ అదాలత్‌లో స్వీకరించబోమని అధికారులు స్పష్టం చేశారు.

# అధికారులతో మాట్లాడుకున్నాం మా జోలికి ఏ అధికారి రాడు

- మియాపూర్ 100, 101 సర్వేనెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమి నిరంతరం ఆక్రమణలకు గురవుతుంది.
- ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత చూపిస్తున్నారు.
- నిర్మాణం మొదటి దశలోనే ఫిర్యాదులు అందుతున్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా, మొత్తం పూర్తి దశకు వచ్చిన తర్వాత నోటీసులు ఇచ్చాం తదుపరి చర్యలు తీసుకుంటామంటూ కాలయాపన చేయడం అధికారులకు రివాజుగా మారింది.



అభ్యుదయం.మియాపూర్.అక్టోబర్ 7. శేరిలింగంపల్లి మండల పరిధిలోని అనేక ప్రభుత్వ భూములు, చెరువుల బఫర్ జోన్లు నిరంతరం ఆక్రమణలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. గచ్చిబౌలి,మాదాపూర్,కొండాపూర్,మియాపూర్, చందానగర్ ప్రాంతాలలో అనేకచోట్ల ప్రభుత్వ భూముల్లో తప్పుడు సర్వే నెంబర్లతో నిర్మాణ అనుమతులు పొంది భారీ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు, దీనికి కారణం సదరునిర్మాణదారులు అధికారులకు ముడుపుల మహిమా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా. తాజాగా కోర్టు వివాదంలో ఉన్న మియాపూర్,ప్రశాంత్ నగర్ 100 సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు దాదాపు 500 గజాల స్థలంలో దర్జాగా కాంక్రీట్ తో ఫ్లోర్ సిద్ధం చేసి భారీ నిర్మాణానికి రెడీగా ఉన్న విషయంపై గత పది రోజులుగా రెవెన్యూ అధికారులకు కాంక్రీట్ ను తొలగించాలని అనేక ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ఇంతవరకు అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు, నిర్మాణదారులు మాత్రం అధికారులతో మాట్లాడుకున్నాం మా నిర్మాణం దగ్గరికి ఏ అధికారి రాడు మా నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదు అని నిర్భయంగా చెప్పుకుంటుండడం గమనార్హం. దీన్నిబట్టి చూస్తుంటే ప్రభుత్వ భూములు పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణకు రెడీగా ఉన్న కాంక్రీటు నిర్మాణాన్ని తొలగిస్తారా లేక అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తారా అనేది తేలాల్సి ఉంది .



## 18 స్థానాలు ఎగబాకిన శ్రేయస్ అయ్యర్

**కెరీర్ బెస్ట్ 7వ ర్యాంక్ సాధించిన అయ్యర్**

ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకోగా, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో అద్భుత శతకం సాధించిన శ్రేయస్ అయ్యర్, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. నిన్న జరిగిన ఆ మ్యాచ్‌లో శ్రేయస్ కేవలం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి జట్టుకు 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20ల్లో భారత్ తరపున మూడో అత్యుత్తమ ర్యాంకు బ్యాటర్‌గా నిలిచాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇషాన్ కిషన్ (1), అభిషేక్ శర్మ (2) తొలి రెండు స్థానాల్లో ఉండగా.. తిలక్ వర్మ 10వ స్థానంలో ఉన్నాడు. దీంతో టీ20 బ్యాటింగ్ టాప్-10లో నలుగురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. మరోవైపు వన్డే ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులు చేసిన గిల్, తన కెరీర్‌లోనే అత్యధికంగా 841 రేటింగ్ పాయింట్లను అందుకున్నాడు. విజయవంతమైన వన్డే ఛేదనలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం గమనార్హం. ఇదే జాబితాలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో ర్యాంకుకు పడిపోయాడు. అదే సిరీస్‌లో అజేయ శతకం (129) బాదిన వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తిరిగి టాప్-10లోకి ప్రవేశించాడు. బౌలింగ్ విభాగంలో ఆఫ్ఘనిస్థాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మళ్లీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్‌ను వెనక్కి నెట్టి రషీద్ 8వ సారి నంబర్ 1 ర్యాంకును అందుకున్నాడు.

# అగార్కర్ వల్లే భువీ కంబ్యాక్ ఆగిపోయిందా?





టీమిండియా స్వింగ్ సుల్తాన్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో భువికి చోటు దక్కడం అభిమానులకు ఊరటనిచ్చింది. అయితే ఇన్నాళ్లు ఆయనను జట్టులోకి తీసుకోకపోవడానికి మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కరే ప్రధాన కారణమంటూ ఒక దిగ్భ్రాంతికర కథనం వెలుగులోకి వచ్చింది. అగార్కర్ పదవీ కాలం ముగియడం, ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వంలోని తాత్కాలిక సెలెక్షన్ కమిటీ రావడం వెనువెంటనే జరగడంతో భువి కమ్‌బ్యాక్ సాధ్యమైంది.గత కొంతకాలంగా ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ భువనేశ్వర్ కుమార్‌ను అగార్కర్ సెలెక్షన్ కమిటీ వరుసగా పక్కన పెడుతూ వచ్చింది. భవిష్యత్తు అవసరాల కోసం కేవలం యంగ్ ఫాస్ట్ బౌలర్లను మాత్రమే ప్రోత్సహించాలని అగార్కర్ గట్టిగా భావించడమే దీనికి కారణమని తెలుస్తోంది. కమిటీలోని మాజీ పేసర్ ఆర్పీ సింగ్ పలుమార్లు భువీ పేరును ప్రతిపాదించినా, అగార్కర్ మద్దతు లభించకపోవడంతో ఆయన రీఎంట్రీ ఆలస్యమైందని ఆ నివేదిక పేర్కొంది. అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా తప్పుకున్న తర్వాత బీసీసీఐ ప్రజ్ఞాన్ ఓజాను తాత్కాలిక సెలెక్షన్ కమిటీ హెడ్‌గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఓజా, భువనేశ్వర్ అనుభవంపై పూర్తి నమ్మకం ఉంచి న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటును భర్తీ చేసేందుకు, అనుభవజ్ఞుడైన భువీ ఉండటం జట్టుకు ఎంతో ప్రయోజనకరమని సెలెక్టర్లు భావించారు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో ఆర్‌సిబి వరుసగా రెండు టైటిళ్లు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. భువి రీఎంట్రీ కేవలం పాత పేరు చూసి ఇచ్చినది కాదు. ఐపీఎల్ 2025లో ఆర్‌సిబి తరఫున 14 మ్యాచుల్లో 17 వికెట్లు, 2026 సీజన్‌లో 16 మ్యాచుల్లో ఏకంగా 28 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో సత్తా చాటారు. భారత్ తరఫున ఇప్పటివరకు 87 ౨20 మ్యాచ్‌ల్లో 90 వికెట్లు పడగొట్టిన భువనేశ్వర్, కొత్త బంతితో స్వింగ్ చేసే నైపుణ్యంతో మళ్లీ టీమిండియాలో మెరవడానికి





సిద్ధమయ్యారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో యంగ్ టీమ్‌తో కలిసి ఆయన న్యూజిలాండ్ సిరీస్‌లో ఆడనున్నారు. న్యూజిలాండ్ సిరీస్ కోసం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. జట్టులో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, శివం దూబే, నితీష్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్థానం సంపాదించారు. ఈ యంగ్ అండ్ ఎక్స్‌పీరియన్స్ కాంబినేషన్ సిరీస ్‌లో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

.........

# భారత మహిళా క్రికెట్? జట్టు కెప్టెన్?గా స్మృతి మంధాన

భారత మహిళ క్రికెట్? జట్టు కెప్టెన్?గా సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన నియమితులయ్యారు. భారత మహిళా క్రికెట్ జట్టు సారథ్యం నుంచి హర్మన్ ప్రీత్ కౌర్ వైదొలిగిన నేపథ్యంలో ఆమె స్థానంలో స్మృతి మంధానను కెప్టెన్‌గా నియమిస్తూ బీసీసీఐ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా స్మృతి మంధానకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా శుభాకాంక్షలు తెలిపారు. భారత మహిళ క్రికెట్ జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణుల్లో ఒకరైన మంధాన, 2013 నుంచి జాతీయ జట్టులో సభ్యురాలిగా కొనసాగుతూ ఈ బాధ్యతను చేపట్టారు. ఆమె గతంలో 18టీ20, లు, నాలుగు వన్డేలలో భారత జట్టుకు నాయకత్వం వహించారు. భారత జట్టుకు నాయకత్వం వహించే బాధ్యత తనకు అప్పగించడంపై స్మృతి మంధాన స్పందించారు. ఇది తనకు దక్కిన ప్రత్యేకమైన గౌరవంగా ఆమె పేర్కొన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశం ఎంతో విలువైందిగా భావిస్తానని, అలాగే, తనకు మద్దతుగా నిలిచి నమ్మకం ఉంచిన బీసీసీఐ, సెలక్టర్లు, సహచర క్రికెటర్లకు స్మృతి కృతజ్ఞతలు తెలిపారు. భారత మహిళా క్రికెట్? జట్టును మరింత ముందుకు తీసుకెళ్లెందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో గత కొన్నేళు ్లగా సారథ్యం వహించిన హర్మన్ ప్రీత్ సేవలను స్మృతి అభినందించారు. గొప్ప నిబద్ధతతో జట్టును ముందుకు నడిపించడంలో హర్మన్? కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

ఈ నెలలో జింబాబ్వేతో స్వదేశంలో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు స్మృతి మంధానను సారథిగా వ్యవహరించనున్నారు. టీ20ల్లో షెఫాలి వర్మ, వన్డేల్లో దీప్తి శర్మ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. అయితే, రెండు జట్లలోనూ హర్మన్‌ప్రీత్‌కు చోటు దక్కింది. రాయ్‌పుర్ వేదికగా ఈ నెల 16, 18, 20 తేదీల్లో టీ20 సిరీస్ జరుగనుంది. 23, 25, 28 తేదీల్లో వడోదర వన్డే సిరీస్‌కు ఆతిథ్యమివ్వనుంది. టీ20 జట్టులో ప్రతీకా రావల్‌కు చోటు దక్కలేదు. కానీ నికీ ప్రసాద్, మిన్ను మణి, అనుష్క శర్మ జింతిమని కలితాలను జట్టులోకి తీసుకున్నారు. వీరంతా ఆస్ట్రేలియా మహిళల జట్టుతో ఇటీవల జరిగిన సిరీస్‌లలో ఆడారు. ఇక, స్మృతి మంధాన విషయానికొస్తే, 29 ఏళ్ల మంధాన దేశవాళీ, ఫ్రాంచైజీ క్రికెట్‌లో నాయకురాలిగా గణనీయమైన విజయాన్ని సాధించారు. ముఖ్యంగా 2024, 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్?సీబీ) జట్టును 'ఉమెన్స్ ప్రీమియర్ లీగ్' (డబ్ల్యూపీఎల్?) టైటిల్స్ వైపు నడిపించడం ఇందులో చెప్పుకోదగ్గ విషయం. ఈ విజయాలే ఆమెకు భారత





జట్టు పూర్తిస్థాయి నాయకత్వ బాధ్యతలు దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయని చెప్పవచ్చు. మరోవైపు, స్మృతి మంధాన నియామకంపై మిథున్ మన్హాస్ అభినందనలు తెలిపారు. స్మృతిపై పూర్తి నమ్మకం ఉందని, ఆటపై ఆమెకు ఉన్న అనుభవం ఈ కొత్త బాధ్యతలో జట్టుకు ఎంతో మేలు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్మృతి సమర్థవంతంగా కెప్టెన్సీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. స్మృతి సాధించిన విజయాని ఆయన ప్రస్తావించారు. '

# భారత క్రికెట్‌కు 'రో-కో' ఒక వరం

**పాకిస్థాన్ మాజీ పేసర్ సోహైల్ తన్వీర్**

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం భారత క్రికెట్‌కు దొరికిన ఒక వరం అని పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ ప్రశంసించాడు. వారిద్దరి అపార అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని, రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని వారి సేవలు అత్యంత కీలకమని అభిప్రాయపడ్డాడు. ఇటీవల ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ సోహైల్ తన్వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "విరాట్ కోహ్లీ గణాంకాలే అతని సత్తా ఏంటో చెబుతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు అతను ఎన్నో మధురమైన జ్ఞాపకాలను అందించాడు. కోహ్లీ వీలైనంత ఎక్కువ కాలం ఆడటం భారత క్రికెట్‌కు నిజంగా ఒక వరం" అని ఆయన అన్నాడు. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు కూడా వర్తింపజేస్తూ, వయసును ప్రతికూలంగా చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు. 2024 జూన్ లో టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత కోహ్లీ, రోహిత్ పొట్టి ఫార్మాట్‌కు, 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు





రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరూ కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో తన్వీర్ మాట్లాడుతూ.. "సీనియర్ ఆటగాళ్లకు తమ ఆటను ఎలా నిర్వహించుకోవాలో బాగా తెలుసు. అదే సమయంలో వారు యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయగలరు. రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్, లయను కాపాడుకోగలిగితే, అతను, కోహ్లీ ఇద్దరూ జట్టులో కొనసాగడం శుభపరిణామం" అని వివరించాడు. 39 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో 92, 101 పరుగులు సాధించాడు. అతను 2027 ప్రపంచకప్‌లో ఆడతాడా? లేదా? అనే చర్చ జరుగుతున్నప్పటికీ, ఫామ్, ఫిట్‌నెస్ ఉన్నంతవరకు వయసుతో సంబంధం లేదని తన్వీర్ నొక్కిచెప్పాడు. అనుభవజ్ఞులైన ఈ ఇద్దరు ఆటగాళ్ల మార్గదర్శకత్వంలో యువ జట్టు రాటుదేలుతుందని అభిప్రాయపడ్డాడు.

# చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది

## అగార్కర్‌కు గంభీర్ ఎమోషనల్ మెసేజ్

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఘనంగా వీడ్కోలు పలికాడు. అగార్కర్ హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు గెలవడాన్ని గుర్తు చేసుకున్న గంభీర్.. భవిష్యత్తులో చరిత్ర అతడిని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుందని పేర్కొన్నాడు. "అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ హయాంలో సాధించిన మూడు ఐసీసీ ట్రోఫీలే మీ నమ్మకానికి నిదర్శనం. ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు. చరిత్ర మిమ్మల్ని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుంది. ధన్యవాదాలు. మీ భవిష్యత్తుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని గంభీర్ 'ఎక్స్'లో పోస్టు చేశాడు. 2023 జులైలో అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్ సాధించింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు జట్లను ఎంపిక చేయడం అగార్కర్



చేపట్టిన చివరి బాధ్యతగా నిలిచింది. అగార్కర్ పదవీకాలం మంగళవారంతో అధికారికంగా ముగిసింది. ఖాళీ అయిన సెలెక్టర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వాని ంచింది. ప్రస్తుతం మాజీ భారత స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా తాత్కాలిక చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20లు, భారత్-ఏ జట్టుకు సంబంధించిన మూడు మ్యాచ్‌ల కోసం జట్ల ఎంపికలో అతడు పాల్గొన్నాడు. సెలెక్షన్ ప్యానెల్‌లో ఓజాతో పాటు శివసుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్పీ సింగ్ ఉన్నారు.

# (సంపాదకీయం)

## అనుభవమే గొప్ప ఆస్తి

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు. తన చిన్నతనం రోజులను గుర్తుచేసుకుంటూ, గుజరాత్‌లోని వద్నగర్‌ను ప్రస్తావించారు ప్రధాని మోదీ. తాను ఎప్పుడూ పాఠశాలకు అందరికంటే ముందుగా వచ్చే విద్యార్థులలో ఒకడినని తెలిపారు. నేర్చుకోవాలనే తపన తన జీవితంలో ఒక భాగమని, నేటికీ తాను ఎప్పుడూ ఒక విద్యార్థిగానే భావిస్తానని పేర్కొన్నారు. తన చదువు, నేర్చుకునే తపన ఎన్నటికీ తగ్గకూడదని దేవుడిని ప్రార్థించినట్లు వెల్లడించారు. జీవితంలో ఎదురైన కష్టాల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చెబుతూ, "నన్ను కించపరిచిన వారు నాకు కోసం తిరిగి నిలబడటం నేర్పించారు. నన్ను వ్యతిరేకించిన వారు ప్రజాస్వామ్య శక్తిని నేర్పించారు. ప్రతి సంక్షోభం నా సహనానికి ఒక పరీక్షగా నిలిచింది" అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు. మరోవైపు 25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడుసార్లు సేవలందించిన సమయంలో మోదీ పలు విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టారని కేబినెట్ పేర్కొంది. గుజరాత్‌లో అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ దార్శనికతతో ముందుకు సాగుతున్నారని తెలిపింది. చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను, దేశంలో పేదరికాన్ని స్వయంగా చూసిన అనుభవం మోదీ విధానాలపై ప్రభావం చూపిందని పేర్కొంది. ఆ అనుభవాలతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తెలిపింది. మహిళలు, రైతులు, యువతకు అవకాశాలను విస్తరించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేబినెట్ పేర్కొంది. దేశ అభివృద్ధికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా చేపడుతున్నారని తెలిపింది. మోదీ నాయకత్వంలో మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. హైవేల విస్తరణ, రైల్వేల ఆధునికీకరణ వేగంగా జరుగుతున్నాయని పేర్కొంది. అలాగే మోదీ పాలనలో డిజిటల్ సేవల్లోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని కేబినెట్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ తన నాయకత్వ సామర్థ్యంతో దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొంది. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాధాన్యం మరింత పెరుగుతోందని తెలిపింది. దేశ భద్రత విషయంలోనూ ప్రధాని మోదీ రాజీపడని వైఖరిని అవలంబిస్తున్నారని కేబినెట్ తీర్మానంలో పేర్కొంది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలు ఇందుకు నిదర్శనమని తెలిపింది. 2047 నాటికి సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు మద్దతుగా నిలుస్తూ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు కేబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను తగ్గించి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఇట్లా పనిచేస్తుందని ఆయన వివరించారు. రూ.500 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఇట్లా మదింపు చేస్తుందని తెలిపారు.

## త్వరలో బన్ని ఉత్సవాలు.. నిర్వహణపై అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్ష



కర్నూలు దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేవరగట్టు బన్ని ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, హొళగుంద, హాలహర్వి, ఆలూరు మండలాల అధికారులు, సంబంధిత గ్రామాల పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ ఏర్పాట్లపై సమీక్షించారు.
కలెక్టర్ మాట్లాడుతూ... ఉత్సవ ప్రాంతం, ఆలయ పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, వాటర్ ట్యాంకులు, భవనాలు, చెట్లపైకి ఎక్కకుండా బారికేడింగ్, పోలీసు బందోబస్తు పటిష్టం చేయాలన్నారు. పోలీసు, రెవెన్యూ, వైద్య, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీసు అధికారులు, తహశీల్దార్లు కలిసి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ముందుగా వెళ్లి అవసరమైన ఏర్పాట్లను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ఈసారి ఏర్పాట్లను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.

**గుంతలు లేకుండా చూడాలి**

దేవరగట్టు, నెరణికి తాండా, కొత్తపేట గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో గుంతలను గుర్తించి ఉత్సవానికి ముందే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. శాశ్వత పనులు పూర్తయ్యే వరకు అవసరమైన తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఆలయ పరిసరాలు, రద్దీ ప్రాంతాలు, చీకటి ప్రదేశాల్లో తగినంత లైటింగ్, మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట టార్చ్ లైట్లు, ఇతర లైటింగ్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.
భక్తుల రద్దీ దృష్ట్యా పారిశుద్ధ్య సిబ్బందిని అవసరమైన షిఫ్టుల్లో అందుబాటులో ఉంచి, తగిన సంఖ్యలో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, అవసరమైన చోట భద్రతా ఏర్పాట్లకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించేందుకు సంబంధిత అనుమతులను త్వరగా పొందాలని ఆదేశించారు.
అత్యవసర సేవలుఉత్సవ సమయంలో అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవరగట్టు 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. అంబులెన్స్, అదనపు స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, మందులు తగినంతగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి అంబులెన్స్‌కు అదనంగా 6--7 స్ట్రెచర్లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో త్వరగా తరలించేలా అంబులెన్సులకు ప్రత్యేక ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, అనస్థీషియా, జనరల్ సర్జరీ తదితర వైద్య నిపుణులతో పాటు స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రుల వద్ద రోగులతో వచ్చే వారి రద్దీని నియంత్రించేందుకు పోలీసు సిబ్బంది, ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్సవానికి వచ్చే భక్తులకు తాగునీటి కొరత లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సమృద్ధిగా నీటి వసతులు కల్పించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలను నివారించేందుకు తగిన సంఖ్యలో ఫైర్ టెండర్లను సిద్ధంగా ఉంచాలని, ఇరుకైన మార్గాల్లోకి వెళ్లగలిగే చిన్న ఫైర్ టెండర్లను కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉత్సవ సమయంలో డ్రై డేస్ అమలు, అక్రమ మద్యం రవాణా, నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో వీఆర్‌ఏలు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉత్సవ సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు.

## ఫ్రాన్స్‌ను స్వాధీనం చేసుకోవాలనుకుంటోంది..

**డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు..!**

ఱశీఋఝశ్రీఎ ంతీబఎజూ : ఫ్రాన్స్ లో జరుగుతున్న భారీ విద్యార్థి ఆందోళనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనలకు అదుపుతప్పిన వలసలే కారణమని, దేశాన్ని (ఫ్రాన్స్) ఇస్లాం తన అధీనంలోకి తీసుకునే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను ఫ్రాన్స్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఫ్రాన్స్‌లో జరుగుతున్నది అదుపులేని సామూహిక వలసల ఫలితమే తప్ప మరొకటి కాదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ నిరసనలు పాఠశాలల గురించి కాదని అన్నారు. ఒకప్పుడు గొప్ప దేశంగా ఉన్న ఫ్రాన్స్‌ను ఇస్లాం స్వాధీనం చేసుకోవాలనుకుంటోందని పేర్కొన్నారు. అయితే ఫ్రాన్స్‌లో జరుగుతున్న నిరసనలకు, ట్రంప్ ఆరోపణలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టమవుతున్నది. విద్యావ్యవస్థలో నెలకొన్న లోపాలు, నిధుల కొరత, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలపై ఆందోళనలు జరుగుతున్నాయి.



విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గత సెప్టెంబర్ నుంచి ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనల డిమాండ్లలో వలసలు లేదా మతపరమైన అంశాలు ఎక్కడా లేవు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారో ఘాటుగా స్పందించారు. మన కథను మనమే రాసుకోకపోతే, ఇతరులు మన కోసం రాస్తారని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను ఇతరులు తమకు అనుకూలంగా అన్వయించుకోవడానికి అనుమతించవద్దని ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను హెచ్చరించారు.

నిన్న జరిగిన నిరసనల్లో దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది పాల్గొన్నారని ప్రభుత్వ వర్గాలు చెప్పగా.. 4.5 లక్షల మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటివరకు 6,100 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

## ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే తీరుపై దుమారం..

### విద్యార్థినిని పదేపదే తాకిన మల్‌రెడ్డి రంగారెడ్డి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంత ఉపయోగపడుతోందని తెలుసుకునేందుకు ఆర్టీసీ బస్సెక్కిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. ఓ విద్యార్థినితో ప్రవర్తించిన తీరు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. పథకం వల్ల ఏడాదికి రూ.45 వేల వరకు ఆదా అవుతోందని ఆ యువతి చెబుతుండగానే.. ఎమ్మెల్యే ఆమె చేయిని పలుమార్లు పట్టుకోవడం, తాకడం వీడియోలో కనిపించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఎమ్మెల్యే తీరుపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నదో స్వయంగా తెలుసుకునేందుకు మంగళవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో బస్సులో నిలబడి ఉన్న ఓ విద్యార్థినిని పలకరించి.. పథకం ద్వారా ఆమెకు కలుగుతున్న ప్రయోజనాలను



అడిగారు. దీనికి విద్యార్థిని స్పందిస్తూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ప్రయాణ సదుపాయం వల్ల కాలేజీకి వెళ్లేందుకు అయ్యే ఖర్చు పూర్తిగా ఆదా అవుతోందని చెప్పింది. ఏడాదికి దాదాపు రూ.45 వేల వరకు ప్రయాణ ఖర్చు మిగులుతోందని సంతోషంగా వివరించింది. అయితే ఇదే సమయంలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు వివాదానికి కారణమైంది. విద్యార్థినితో సంభాషణ కొనసాగుతుండగా ఆమె చేయిని ఎమ్మెల్యే పలుమార్లు పట్టుకోవడం, తాకడం వీడియోలో రికార్డయింది. ఎమ్మెల్యే స్పర్శకు ఆమె అసౌకర్యంగా ఉన్నట్లు వీడియోలో కనిపించగా.. తన చేయిని వెనక్కి తీసుకునేందుకు, పక్కకు తప్పుకునేందుకు ఆమె పలుమార్లు ప్రయత్నించినట్లు దృశ్యాల్లో కనిపించింది.




# ఏడాదికి ఒక్కసారే జీఎస్‌టీ రేట్ల సవరణ

న్యూఢిల్లీ: జీఎస్‌టీ రేట్ల సవరణలకు సంబంధించిన ప్రతిపాదనలను ఏడాదిలో ఒకసారే జీఎస్‌టీ మండలి పరిశీలించనుందని, మార్పులు చేస్తే అవి ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నెల 8వ తేదీన 57వ జీఎస్‌టీ మండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశ అజెండాలో పన్ను రేట్ల మార్పులు ఏమీ లేవని తెలుస్తోంది. గత ఏడాది సెప్టెంబరులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్‌టీ మండలి సమావేశంలో పన్ను రేట్లు, శ్లాబులను హేతుబద్ధీకరించారు. అప్పటి వరకు నాలుగు పన్ను శ్లాబులు (5%, 12%, 18%, 28%) ఉండగా.. వీటిలో 12శాతం, 28శాతం శ్లాబులను తొలగించి 5 శాతం, 18 శాతం శ్లాబులను కొనసాగించిన విషయం తెలిసిందే. కాగా ఈ సారి సమావేశంలో ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరిగే డెలివరీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా 5 శాతం సింగిల్ జీఎస్‌టీ రేటును వర్తింపజేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే తమ ఉద్యోగుల బీమా కవరేజీ కోసం కొనుగోలు చేసిన బీమా పాలసీలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను పొందేందుకు కంపెనీలకు అనుమతిచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం ఉద్యోగుల కోసం కంపెనీలు కొన్న ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధిస్తున్నారు. ఆ పన్నుపై ఐటీసీని పొందే అవకాశం లేదు. మరోవైపు ఏడు రకాల అరుదైన వ్యాధుల చికిత్స కోసం దిగుమతి చేసుకునే ఔషధాలు, కొనుగోలు చేసే ప్రత్యేక ఆహార పదార్థాలను జీఎస్‌టీ నుంచి మినహాయించే ప్రతిపాదన కూడా మండలి పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది.




# యూపీఐ ఛార్జీల వల్ల లావాదేవీలు తగ్గవు

## ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై కొత్తగా తీసుకురానున్న వ్యాపారి రుసుముల ప్రభావం గురించి భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వల్ప రుసుము విధించినంత మాత్రాన యూపీఐ లావాదేవీల సంఖ్యపై పెద్దగా ప్రభావం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 15 నుంచి ఎంపిక చేసిన వ్యాపార చెల్లింపులపై వ్యాపారి తగ్గింపు రుసుము విధానం అమల్లోకి రానుంది రూ.2,000కు మించి వ్యాపారికి చేసే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే ఒక్క లావాదేవీకి ఈ రుసుము గరిష్ఠంగా రూ.300కు పరిమితం అవుతుంది. ఈ రుసుమును వినియోగదారుల నుంచి వసూలు చేయరు. అర్హత కలిగిన వ్యాపారులే ఈ రుసుమును భరించాల్సి ఉంటుంది. రూ.2,000 వరకు ఉండే చెల్లింపులు, వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే యూపీఐ బదిలీలు ఉచితంగానే కొనసాగుతాయి. చిన్న వ్యాపారులకు వర్తించే సున్నా రుసుము విధానంలోని లావాదేవీలకు కూడా మినహాయింపు ఉంటుందిప్రభుత్వం అంచనా ప్రకారం కొత్త రుసుము విధానం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే యూపీఐ లావాదేవీల్లో దాదాపు 96 శాతం ఎలాంటి మార్పు లేకుండా కొనసాగనున్నాయి (ఖూ× టవవ ాౖశీఎవతీ 15). కొత్త రుసుముల వల్ల యూపీఐ లావాదేవీల సంఖ్యలో ఎలాంటి తగ్గుదలా కనిపించదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. యూపీఐ వ్యవస్థను నిర్వహించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రత, సాంకేతిక వ్యవస్థలకు భారీగా ఖర్చు అవుతోంది. అందుకే వ్యాపారుల నుంచి స్వల్ప మొత్తంలో వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు.

# రుమాటిక్ హార్ట్ డిసీజ్ అంటే ఏమిటి

భారత్‌లో గుండె కవాటాల వ్యాధుల పరిస్థితి పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భిన్నంగా ఉంది. వృద్ధాప్యంలో గుండె కవాటాలు అరిగిపోవడం అక్కడ ప్రధాన కారణంగా కనిపిస్తే, భారత్‌లో చిన్నతనంలో వచ్చిన గొంతు ఇన్‌ఫెక్షన్‌కు సరైన చికిత్స అందకపోవడం వల్ల వచ్చే రుమాటిక్ హార్ట్ డిసీజ్ (ఆర్‌హెచ్‌డీ) ముఖ్య కారణంగా ఉంది. ఈ వ్యాధి కారణంగా గుండె కవాటాలు దెబ్బతిని, కొన్నేళ్ల తర్వాత గుండె పనితీరుపై ప్రభావం చూపుతాయి. భారత్‌లో ప్రతి వెయ్యి మందిలో 1.5 నుంచి 2 మందికి ఈ వ్యాధి ఉన్నట్లు అంచనా. మొత్తం మీద 20 నుంచి 25 లక్షల మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఒక్క ఏడాదిలోనే సుమారు 88,674 మంది ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

### నాలుగు కవాటాలు కీలకం..

గుండెలో రక్తం సరైన దిశలో ప్రవహించేందుకు నాలుగు కవాటాలు కీలకంగా పనిచేస్తాయి. వీటిలో ఏదైనా కవాటం పూర్తిగా తెరుచుకోకపోతే దాన్ని స్టెనోసిస్ అంటారు. సరిగ్గా మూసుకోకపోతే రక్తం వెనక్కి ప్రవహించే పరిస్థితిని రెగర్జిటేషన్ అంటారు. ఈ రెండు పరిస్థితుల్లోనూ గుండెపై అదనపు భారం పడుతుంది. రుమాటిక్ హార్ట్ డిసీజ్‌లో మైట్రల్ కవాటం ఎక్కువగా ప్రభావితమవుతుంది. సుమారు 65 నుంచి 70 శాతం కేసుల్లో ఈ కవాటానికే సమస్య వస్తుంది. ఆ తర్వాత 20 నుంచి 25 శాతం కేసుల్లో ఏఆర్టిక్ కవాటం, సుమారు 10 శాతం కేసుల్లో ట్రైకస్పిడ్ కవాటం ప్రభావితమవుతాయి. చిన్నతనంలో వచ్చిన గొంతు ఇన్‌ఫెక్షన్ సాధారణ సమస్యగానే భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ నష్టం క్రమంగా సంవత్సరాల పాటు కొనసాగుతుంది.

### లక్షణాలు ఎలా ఉంటాయి..

ఈ వ్యాధి లక్షణాలు మొదట్లో సాధారణ సమస్యల మాదిరిగానే కనిపించడంతో చాలామంది వాటిని పట్టించుకోరు. మెట్లు ఎక్కడం, రోజువారీ పనులు చేయడం వంటి సాధారణ కార్యకలాపాల్లోనే కొత్తగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, విశ్రాంతి తీసుకున్నా తగ్గని అలసట, ఛాతిలో నొప్పి లేదా అసౌకర్యం, గుండె వేగంగా లేదా క్రమం తప్పినట్లు కొట్టుకోవడం, కాళ్లు, పాదాలు లేదా పొట్ట భాగంలో వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైద్యులు స్టెతస్కోప్‌తో పరీక్షించినప్పుడు వినిపించే అసాధారణ గుండె శబ్దం కూడా వ్యాధికి ముందస్తు సంకేతంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి భారం పట్టణ ప్రాంతాల కంటే ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వెయ్యి మందిలో 2.2 మందికి, పట్టణ ప్రాంతాల్లో 1.23 మందికి ఈ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు.

### మహిళల్లో అధికం..

యువతలో, ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్యపై మరింత అప్రమత్తత అవసరం. రుమాటిక్ హార్ట్



డిసీజ్ ఉన్న మహిళలకు గర్భధారణ సమయంలో గుండెపై అదనపు భారం పడడం వల్ల ఇంతకుముందు గుర్తించని కవాటాల సమస్య బయటపడుతుంది లేదా మరింత తీవ్రమవుతుంది. భారత్‌లో గర్భధారణ సమయంలో గుర్తించే గుండె సంబంధిత వ్యాధుల్లో రుమాటిక్ హార్ట్ డిసీజ్ 40 నుంచి 50 శాతం వరకు ఉంటుందని అంచనా. అందువల్ల అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో గర్భధారణకు ముందు లేదా ప్రారంభ దశలో గుండె పరీక్షలు చేయించుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. చిన్నతనంలో వచ్చే గొంతు ఇన్‌ఫెక్షన్‌కు వైద్యుల సూచన మేరకు సరైన చికిత్స అందించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, గుండె దడ వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకపోవడం కీలకం. ఛాతినొప్పి లేదా స్పృహ తప్పడం వంటి లక్షణాలు అకస్మాత్తుగా కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

# గుండె జబ్బులు వచ్చేందుకు ఇవే కాదు, పర్యావరణం కూడా కారణమే.. సైంటిస్టుల వెల్లడి..

। గుండె ఆరోగ్యానికి కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర, ధూమపానం, అధిక బరువు వంటి అంశాలను ప్రధాన ప్రమాద కారకాలుగా పరిగణిస్తారు. అయితే మన చుట్టూ ఉన్న పర్యావరణం కూడా గుండె, రక్తనాళాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. మనం పీల్చే గాలి, పాత పైపుల ద్వారా వచ్చే నీరు, చుట్టుపక్కల ఉండే అధిక శబ్దం, తీవ్రమైన వేడి వంటి అంశాలు కూడా దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు కొలెస్ట్రాల్, రక్తపోటు నియంత్రణలో ఉన్నప్పటికీ, ఏళ్ల తరబడి రద్దీగా ఉండే రహదారి పక్కన లేదా పారిశ్రామిక కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నివసించే వ్యక్తికి పర్యావరణం కారణంగా అదనపు గుండె సంబంధిత ప్రమాదం ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల గుండె జబ్బుల నివారణలో వ్యక్తిగత ఆరోగ్య పరీక్షలతోపాటు పర్యావరణ ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.వాయు కాలుష్యం శ్వాసకోశ సమస్యలకు మాత్రమే కారణమవుతుందని చాలామంది భావిస్తారు. కానీ దాని ప్రభావం గుండె, రక్తనాళాలపైనా ఉంటుంది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి లోతుగా చేరి వాపును పెంచడంతో పాటు రక్తనాళాల పనితీరులో మార్పులు, రక్తం గడ్డకట్టే అవకాశాన్ని పెంచుతాయి. దీర్ఘకాలం కాలుష్యానికి గురికావడం గుండెపోటు, పక్షవాతం వంటి గుండె సంబంధిత సమస్యలతో ముడిపడి ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. 2019లో యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది వాయు కాలుష్యంతో సంబంధం ఉన్న సుమారు 88 లక్షల అదనపు మరణాలు సంభవిస్తున్నట్లు అంచనా వేశారు. వీటిలో గుండె, రక్తనాళాల వ్యాధుల వాటా గణనీయంగా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. వ్యక్తిగతంగా ధూమపానం మానేయడం లేదా రక్తపోటును మందులతో నియంత్రించడం సాధ్యమే అయినా, నివాసం లేదా పనిచేసే ప్రాంతంలోని గాలి నాణ్యతను ఒక్క వ్యక్తి మార్చలేడు. అందుకే వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పట్టణ ప్రణాళిక, గాలి నాణ్యత ప్రమాణాలపై సమిష్టి చర్యలు అవసరం.

### సీసం, అధిక శబ్దం, తీవ్రమైన వేడి..

పర్యావరణంలో ఉండే సీసం, అధిక శబ్దం, తీవ్రమైన వేడి కూడా గుండె ఆరోగ్యానికి సంబంధించిన ప్రమాదాలను పెంచే అంశాలుగా మారుతున్నాయి. పాత ఇళ్లు, కలుషితమైన నేల, పాత నీటి పైపుల ద్వారా సీసానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో 14,289 మంది అమెరికా పెద్దలను 19 సంవత్సరాలకు పైగా పరిశీలించగా, తక్కువ స్థాయి సీసం ప్రభావం కూడా గుండె సంబంధిత మరణాలతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు అంచనా వేశారు. మరోవైపు రహదారులు, విమానాశ్రయాలు, రైల్వే మార్గాల నుంచి వచ్చే నిరంతర శబ్దం నిద్రకు ఆటంకం కలిగించి శరీరంలో ఒత్తిడి ప్రతిస్పందనను పదేపదే ప్రేరేపిస్తాయి. దీంతో రక్తపోటు, రక్తనాళాల పనితీరులో మార్పులు వచ్చే అవకాశం ఉంది. తీవ్రమైన వేడి సమయంలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. వృద్ధులు, ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారు ఇలాంటి పరిస్థితుల్లో మరింత జాగ్రత్తగా ఉండాలి. అడవుల్లో మంటల నుంచి వచ్చే పొగలోని సూక్ష్మ కణాలు కూడా దూర ప్రాంతాలకు చేరి గుండె, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారిపై అదనపు ప్రభావం చూపిస్తాయి.

### పర్యావరణాన్ని కూడా పరిగణించాలి..



గుండె జబ్బుల నివారణలో పర్యావరణ అంశాలను కూడా భాగం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యులు సాధారణంగా ధూమపానం, ఆహారం, వ్యాయామం, కుటుంబ చరిత్ర, మందుల వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఇకపై రద్దీగా ఉండే రహదారులు లేదా పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో నివసిస్తున్నా, ఇంటి వయసు, పరిస్థితి ఎలా ఉంది, నీటి నాణ్యత ఎలా ఉంది, పని ప్రదేశంలో లోహాలు లేదా రసాయనాల ప్రభావం ఉందా, ట్రాఫిక్ లేదా విమానాల శబ్దానికి తరచూ గురవుతున్నారా వంటి విషయాలను కూడా తెలుసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే పర్యావరణ ప్రమాదాలను కేవలం మందులతో నియంత్రించడం సాధ్యం కాదు. పరిశుభ్రమైన రవాణా వ్యవస్థలు, సీసం పైపుల మార్పు, పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణ, ట్రాఫిక్, అధిక శబ్దాన్ని తగ్గించే చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయంచ దతాయి. కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి కొలతలు గుండె ప్రమాదాన్ని అంచనా వేయడంలో ఎప్పటికీ ముఖ్యమే. మొత్తం గుండె ఆరోగ్యాన్ని అంచనా వేయలేం. ఏళ్ల తరబడి కాలుష్య గాలి, సీసం, అధిక శబ్దం, తీవ్రమైన వేడి వంటి పర్యావరణ ప్రభావాలకు గురికావడం కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# తీవ్రమైన వ్యాయామాలను ఒకేసారి చేస్తే గుండెకు నష్టమే..

వ్యాయామం, పరుగు, కఠినమైన శారీరక శ్రమ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ముఖ్యంగా యువతలో వ్యాయామం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండె సంబంధిత ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కుటుంబంలో గుండె సంబంధిత సమస్యల చరిత్ర ఉండడం, గుర్తించని గుండె సమస్యలు లేదా శరీరం అలవాటు పడకముందే పరిమితికి మించి తీవ్రమైన వ్యాయామం చేయడం ఇందుకు కారణాలుగా ఉంటాయి. సాధారణంగా క్రమం తప్పకుండా చేసే వ్యాయామం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీర్ఘకాలంలో గుండె జబ్బులు, ఆకస్మిక గుండె ఆగిపోవడం వంటి సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అయితే ఒక్కసారిగా శరీర సామర్థ్యానికి మించి తీవ్రమైన వ్యాయామం చేయడం వల్ల గుండెపై అదనపు ఒత్తిడి పడుతుంది, ముఖ్యంగా ముందుగా గుర్తించని గుండె సమస్య ఉన్నవారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

### నెమ్మదిగా ప్రారంభించాలి..

వ్యాయామాన్ని కొత్తగా ప్రారంభించేవారు లేదా చాలాకాలం విరామం తర్వాత మళ్లీ వ్యాయామం మొదలుపెట్టేవారు తొలుత నెమ్మదిగా ప్రారంభించడం మంచిది. శరీరం, గుండె వ్యాయామానికి అలవాటు పడే కొద్దీ క్రమంగా తీవ్రతను పెంచాలి. వ్యాయామం చేస్తున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఒక్కసారిగా తల తిరగడం, మైకం, ఛాతీలో బిగుతు లేదా ఒత్తిడి, దవడ, మెడ, భుజం లేదా ఎడమ చేతిలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని సాధారణ అలసటగా భావించి కొనసాగించకూడదు. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోవడం, దాంతో శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా నిలిచిపోతుంది. వ్యాయామ



సమయంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రతి క్షణం కీలకమే. వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలితే వెంటనే అత్యవసర వైద్య సేవలకు సమాచారం అందించి, ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రారంభించాలి. మొదటి కొన్ని నిమిషాల్లో తీసుకునే వేగవంతమైన చర్య ప్రాణాలను కాపాడడంలో కీలకంగా ఉంటుంది.



# సక్సెస్ మాత్రం అందుకోలేకపోతున్నారు

పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను 'ఆర్ 100'కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు 'ఆర్ 100' తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. 'ఆర్100' తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. 'సీత', 'ఆర్ డీ ఎక్స్ లవ్', 'వెంకీ మామ', 'డిస్కో రాజా', 'అనగనగా ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా', 'మయా పేటిక', 'రక్షణ' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. 'ఆర్ ఎక్స్ 100' స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్ 100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా 'మంగళవారం'. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో షైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. 'మంగళవారం' తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'ఆర్100'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్ గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.

# 'ఫౌజీ' కంటే ముందు స్పిరిట్..







ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. వాటిలో 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అయితే... ఆ సినిమాల విడుదల విషయంలో కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. దానికి ప్రభాస్ తెర దించినట్టు తెలిసింది. థియేటర్లలోకి 'ఫౌజీ' కంటే ముందు 'స్పిరిట్'ను తీసుకు రావాలని ప్లాన్ చేశారట. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఫౌజీ'. తొలుత ఈ ఏడాది (2026) డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, ఆ తేదీకి సినిమా రావడం కష్టమని చిత్ర నిర్మాతలలో ఒకరైన 'మైత్రీ మూవీ మేకర్స్' రవిశంకర్ యలమంచిలి తెలిపారు. దాంతో ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' విడుదల సైతం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని ఫిల్మ్ నగర్ సర్కిళ్ళలో వినిపించింది. ఎందుకంటే... ఆ సినిమాను వచ్చే ఏడాది (2027) మార్చి 5న విడుదల చేయడానికి ప్లాన్ చేశారు. డిసెంబర్ నెలలో రావాల్సిన 'ఫౌజీ' రెండు మూడు నెలలు వెనక్కి వెళితే... మార్చి 2027లో విడుదలకు సిద్ధమవుతున్న 'స్పిరిట్' కూడా వెనక్కి వెళుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే... 'ఫౌజీ' లేటైనా సరే 'స్పిరిట్' లేట్ కాకూడదని, హను రాఘవపూడి సినిమా కంటే ముందు సందీప్ రెడ్డి వంగా సినిమాను రిలీజ్ చేయాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. అదీ సంగతి. తన కెరీర్‌లో 24వ సినిమా అనుకున్న 'ఫౌజీ'ని వెనక్కి తీసుకు వెళ్లి... 25వ సినిమా అనుకున్న 'స్పిరిట్'ను ప్రభాస్ ముందుకు తీసుకు వస్తున్నారన్నమాట.

దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న 'స్పిరిట్'ను ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారమే షూట్ చేస్తున్నారు. కానీ, హను రాఘవపూడి దర్శకత్వంలోని 'ఫౌజీ' చిత్రీకరణ ఇంకా పూర్తి కాలేదు. అది సాగుతూ వెళుతోంది. అందువల్ల, వచ్చే ఏడాది వేసవి తర్వాత థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారట.

# నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్




ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# అక్టోబర్ 23న రాధిక 'డెలివరీ బాయ్' రిలీజ్

రాధిక శరత్ కుమార్, లియో శివకుమార్, బ్రిగిడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'డెలివరీ బాయ్' విడుదల తేదీ ఖరారైంది. నాని దర్శకత్వం వహిస్తున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ 'సరిగమ తమిళ్' తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల తేదీ పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు నాని గతంలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తల్లిని కాపాడుకోవడం కోసం ఓ డెలివరీ బాయ్ చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ.




దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన హీరో, తన తల్లిని రక్షించుకోవడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తుంది" అని ఆయన వివరించారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. చెన్నై, కోయంబత్తూర్‌లలో కేవలం 42 రోజుల వ్యవధిలోనే మొత్తం చిత్రీకరణను ముగించడం విశేషం. షూటింగ్ పూర్తయిన వెంటనే డబ్బింగ్ సహా




పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ చిత్రంలో దుష్యంత్, కాళీ వెంకట్, బోస్ వెంకట్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశాసి క్రియేషన్స్ పతాకంపై అముత లియోనీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుందరమూర్తి సంగీతం అందిస్తుండగా, ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నంద మణి వాసగం సంభాషణలు, వసంత్ ఎడిటింగ్ అందిస్తున్నారు.

# 50 కోట్ల క్లబ్బులో 'మందాడి'

తమిళంలో హాస్య నటుడిగా కెరీర్ ప్రారంభించి, తర్వాత కథానాయకుడిగా మారిన నటుడు సూరి. తెలుగులో యూట్యూబ్ ఫిలిమ్స్ నుంచి కెరీర్ స్టార్ట్ చేసి, తర్వాత సినిమాల్లో హీరోగా స్నేహితుడి పాత్రలు చేసి, ఆ తర్వాత హీరోగా మారిన నటుడు సుహాస్. వీళ్ళిద్దరూ కలిసి నటించిన సినిమా 'మందాడి'. మందాడి'లో సూరి హీరోగా, సుహాస్ విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మతిమారన్ పుగళేంది దర్శకుడు. సూరి సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటించగా... సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ ఇతర కీలక




పాత్రలు పోషించారు. కలెక్షన్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్స్ ఆఫీస్ బరిలో 'మందాడి' సినిమా 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సెప్టెంబర్ 10న విడుదల చేసింది. తెలుగులో మంచి స్పందన అందుకుంది.